క్లుప్తంగా

చర్చి కన్వెన్షన్ హాల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే గ్రంధి


ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న బేతని చర్చి ప్రతినిధులు

భీమవరం (ప్రకాశం చౌక్): స్థానిక బేతని పేటలో కొత్తగా నిర్మించిన బేతని క్రిస్టియన్ కన్వెన్షన్ హాలును రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆదివారం సందర్శించారు. ముందుగా చర్చిలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయనను క్రైస్తవులు ఘనంగా సత్కరించారు. తర్వాత మిషన్ ఆస్పత్రి ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తోట భోగయ్య, గంటా సుందర్‌కుమార్, మద్దుల కరుణకుమార్, ఎస్.పుష్పరాజ్, పట్టా దేవరాజ్, పీడీ వెల్సన్, బండెల సునీల్, పాకా రతన్, పీజే కెనడీ, పట్టా ఇందిర, ఎస్.సుగుణ లీల, జీపీపీ కుమార్, కె.చోటా ప్రకాష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న దాత

కాళ్ల: మండలంలోని కాళ్లకూరు గ్రామంలో వేంచేసి యున్న స్వయం భూ శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు అన్నదాన భవన నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఆలయ ఈవో మోకా అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆకివీడు వాస్తవ్యులు గుర్రం రాములు, భార్య లక్ష్మీకాంతం, కోడలు లక్ష్మీకుమారి జ్ఞాపకార్థం గుర్రం లక్ష్మణరావు రూ:1,11,116లు అన్నదాన భవన నిర్మాణానికి విరాళంగా అందజేశారు. దాతను ఈవో అభినందించారు.

6 వేల ఎకరాల్లో 'ఈ క్రాప్' నమోదు

భీమవరం అర్బన్: భీమవరం మండలంలో దాళ్వా సాగులో సుమారు 6 వేల ఎకరాల్లో 'ఈ క్రాప్' నమోదు చేసినట్లు వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. యనమదుర్రు, దిరుసుమర్రు, అనాకోడేరు, కొమరాడ, చిన అమిరం, రాయలం, నరసింహపురం, కొవ్వాడ అన్నవరం, తాడేరు, బేతపూడి, తుందుర్రు తదితర గ్రామాల్లో సుమారు 8 వేల 300 ఎకరాల్లో దాళ్వా సాగుకు శ్రీకారం చుట్టగా, 6 వేల ఎకరాల్లో 'ఈ క్రాప్' నమోదు చేసినట్లు చెప్పారు. సాగుకు సంబంధించి ఎరువులు డీసీఎంఎస్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

జువ్వలపాలెంలో ఉచిత మెగా వైద్య శిబిరం


శిబిరానికి విచ్చేసిన రోగులు

కాళ్ల: జువ్వలపాలెంలో గోకరాజు వినోద రంగరాజు ఆధ్వర్యాన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. జేపీ క్లినికల్ ల్యాబొరేటరీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రముఖ వైద్యులతో ఎముకల పట్టుత్వ పరీక్ష, బీపీ, షుగర్, కిడ్నీ, ఈసీజీ వంటి పరీక్షలు చేశారు. వైద్యులు రవీంద్ర, డాక్టర్ హరీష్, జి.వంశీకృష్ణ,తో పాటు కైకలూరు వంశీ ఫిజియోథెరపీ హాస్పిటల్, కలిదిండి కిరణ్ కంటి ఆసుపత్రి, విష్ణు డెంటల్ హాస్పిటల్ సిబ్బంది సేవలందించారు. బైర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యాన మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని 450 మంది సద్వినియోగం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

క్యాన్సర్ పట్ల అపోహ వద్దు


భీమవరంలో 3కే వాక్ నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం: క్యాన్సర్ పట్ల అపోహ వద్దని, చికిత్స ఉందని భీమవరం ఒమేగా హాస్పిటల్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ రేవంత్ రెడ్డి గంగసాని, మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ కంతేటి ఆదిత్య పవన్ కుమార్, రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ నల్లం శ్రీకాంత్ తెలిపారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా హాస్పిటల్ ఆధ్వర్యాన పట్టణంలో 3కే వాక్ నిర్వహించారు. డీఎన్నార్ కళాశాల పాలకవర్గ సభ్యుడు కొత్తపల్లి శివరామరాజు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే క్యాన్సర్ దరి చేరదన్నారు. కార్యక్రమంలో బోండా శ్రీరామ్, పల్లారావు, మనోజ్, భీమాల శ్రీరామ్మూర్తి, ఎస్ఆర్‌కేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు, భీమవరం లయన్స్ క్లబ్ సభ్యులు, ఎస్ఆర్‌కేఆర్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, భీమవరం ఆల్ వాకర్స్ అసోసియేషన్, విష్ణు డెంటల్ కళాశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ఎమ్మెల్యే గ్రంధి ఆకాంక్ష

వైఎస్సార్ సీపీ యువ నాయకుడు రవితేజ


టిడ్కో ఇంటి దస్తావేజును లబ్ధిదారుకు అందజేస్తున్న గ్రంధి రవితేజ

భీమవరం: టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందిస్తూ వారితో గృహప్రవేశాలు చేయిస్తున్న ఘనత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కే దక్కుతుందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువత నాయకుడు గ్రంధి రవితేజ అన్నారు. పట్టణంలో 20వ వార్డుకు సంబంధించిన టిడ్కో లబ్ధిదారులకు ఆదివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఇంటి దస్తావేజులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే కాంక్ష, ఆశయం గ్రంధి శ్రీనివాస్‌కు ఉందని, అందుకే మొదటిసారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో 82 ఎకరాల భూమిని ఆనాడు సేకరించడంతో పాటు, తాడేరు రోడ్డులో 700 గృహాలను కూడా నిర్మించినట్లు తెలిపారు. తిరిగి నేడు నియోజకవర్గంలో 15 వేల మందికి పైగా పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలను అందించడంతో పాటు, గృహ నిర్మాణాలకు సంబంధించి రూ.1.80 లక్షల చొప్పున నిధులను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. భీమవరం నియోజకవర్గంలో 2004 నుంచి 2009 వరకు, 2019 నుంచి ఈ ఏడాది వరకు జరిగిన అభివృద్ధి పనులు గతంలో ఎప్పుడైనా జరిగాయా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చారని, చంద్రబాబు 2014 ఎన్నికలలో 600లకు పైగానే హామీలు ఇచ్చి ప్రజలను మోసగించారని, ఈ విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకపక్క సంక్షేమాన్ని, మరోపక్క అభివృద్ధిని పెద్ద ఎత్తున చేస్తున్నారని తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యేగా గ్రంధి శ్రీనివాస్‌కు ప్రజలు పూర్తిగా మద్దతు పలికి అటు రాష్ట్రాభివృద్ధికి, ఇటు నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉండాలని ఆయన కోరారు. పార్టీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య, వార్డు కన్వీనర్ మెంటే బలరాం, సీనియర్ నాయకులు భోగిరెడ్డి హనుమాన్, సచివాలయ కన్వీనర్ మోటుపల్లి వనజ, వార్డు ప్రెసిడెంట్ నరహరశెట్టి అబ్బులు, వార్డు వైస్ ప్రెసిడెంట్ గుంట్ల సత్యనారాయణ, నాయకులు నున్న అంజిబాబు, మానే తేజ సురేష్, బొబ్బిలి శేషగిరి పాల్గొన్నారు.

కాకినాడ ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత


కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో బలరాముడుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ కోమటి మాధవి

పాలకోడేరు: కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న మోగల్లుకు చెందిన గంగుల బలరాముడుకు గ్రామ వలంటీర్ కోమటి మాధవి అక్కడికి వెళ్లి ఆయనకు వృద్ధాప్య పింఛన్ అందజేసింది. అలాగే అక్కడే ఉన్న బలరాముడు భార్య పద్మావతికి కూడా వైఎస్సార్ అభయ హస్తం లబ్ధిని అందజేసింది. ఈ సందర్భంగా ఆ వృద్ధ దంపతులు రాష్ట్రానికి మరలా వైఎస్ జగనే ముఖ్యమంత్రి కావాలంటూ మనస్ఫూర్తిగా దీవించారు.

మావుళ్లమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు


గజమాల అలంకరణలో మావుళ్లమ్మ అమ్మవారు


క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణ ఇలవేల్పు శ్రీ మావుళ్లమ్మ ఆలయ 60వ వార్షికోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం అమ్మవారి దర్శనం, ఉత్సవాలను తిలకించడానికి భక్తులు పోటెత్తారు. భీమవరంతో పాటు జిల్లా నలమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ప్రత్యేక క్యూలైన్లు ద్వారా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. దాతలు సమర్పించిన గజమాలను అమ్మవారికి అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మద్దిరాల మల్లికార్జున శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం వద్ద ఏర్పాటు చేసి లైటింగ్, సెట్టింలను భక్తులు తిలకించారు.

ఆకట్టుకుంటున్న సత్యహరిశ్చంద్ర నాటకం

ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి రాజమండ్రికి చెందిన ఉమాశ్రీ వాణీ కళానికేతన్ బృందం ప్రదర్శించిన సత్యహరిశ్చంద్ర నాటకం ఆకట్టుకుంది. అలాగే కూచిపూడి నృత్యాలు, భగవద్గీత ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు నీరుల్లి కూరగాయలు పండ్ల వర్తక సంఘం, అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌బీకే, సచివాలయ భవనాలు సిద్ధం


దొంగపిండిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం


గూట్లపాడులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రైతు భరోసా కేంద్రం

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని గూట్లపాడులో రైతు భరోసా కేంద్రం, దొంగపిండి గ్రామంలో గ్రామ సచివాలయ భవనాలు ప్రారంభానికి సిద్ధమయ్యాయి. గూట్లపాడులో రైతు భరోసా కేంద్రానికి సొంత భవనం లేకపోవడంతో ఇప్పటి వరకు అద్దె భవనంలోనే నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లడంతో రూ.22 లక్షలతో శాశ్వత భవనాన్ని నిర్మించారు. దీనిపై రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వ్యవసాయాధారిత గ్రామాల్లో 7 ఆర్‌బీకే సెంటర్లు పూర్తయినట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు. దొంగపిండిలో రూ.40 లక్షలతో నూతన సచివాలయ భవన నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేశారు. ఇప్పటికే మండలంలో 25 గ్రామాలకు గానూ జనాభా ప్రాతిపదికన 22 గ్రామాల్లో సచివాలయాలకు భవనాలు పూర్తికాగా 3 గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలను నిర్మించారు.

ఉమాబాలకు ఎంపీ సీటు కేటాయింపు శుభపరిణామం


ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను కలిసిన గూడూరి ఉమాబాల దంపతులు


పీవీఎల్ నర్సింహరాజుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి ఉమాబాల

భీమవరం (ప్రకాశంచౌక్): వైఎస్సార్ సీపీ నర్సాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళను రాజకీయంగా చైతన్యవంతం చేయడంలో ముందుంటారన్నారు. ఇప్పటికే ఒక మహిళను హోంమంత్రిని చేయడం, మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా అనేక మంది మహిళలకు అవకాశాలు కల్పించారన్నారు. అదే విధంగా ప్రతిష్టాత్మకమైన నర్సాపురం ఎంపీ సీటును గూడూరి ఉమాబాలకు కేటాయించడం శుభపరిణామమన్నారు. ఉమాబాల మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గంలోని పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు సహకారంతో పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పనిచేస్తున్నానన్నారు. తనకు ఎంపీ సీటు ఖరారు చేయడంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు.

మావుళ్లమ్మ సేవలో ఉమాబాల దంపతులు

శ్రీ మావుళ్లమ్మ అమ్మవారిని వైఎస్సార్ సీపీ నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, జగదీష్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఉమాబాల దంపతులకు ఆలయ అర్చకుడు వేద ఆశీర్వచనం పలికి సత్కరించారు.

పీవీఎల్‌ను కలిసిన ఉమాబాల

కాళ్ల: వైఎస్సార్ సీపీ నేత, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజును పార్టీ నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఉమాబాల మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని పెద అమిరం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నర్సింహరాజును కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నరసాపురం ఇన్‌చార్జిగా ఉమాబాల నియామకం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసి అభినందించారు. పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

నేడు పెద అమిరంలో గడప గడపకు మన ప్రభుత్వం

కాళ్ల: మండలంలోని పెద అమిరం గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అదివారం తెలిపారు. 2వ సచివాలయం పరిధిలో జరిగే ఈ కార్యక్రమానికి మండల స్థాయి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

నేడు ఆసరా లబ్ధిదారులతో ఆత్మీయ సమ్మేళనం

పాలకోడేరు: వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులతో సోమవారం పాలకోడేరులో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యాన ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు తెలిపారు. సమ్మేళనానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల హాజరుకానున్నారని చెప్పారు. సమ్మేళనానికి మండలం నుంచి నాల్గో విడత డ్వాక్రా రుణమాఫీ లబ్ధి పొందిన 5 వేల మంది మహిళలు హాజరై సంబరాలు చేసుకుంటారని, వారికి భోజన ఏర్పాట్లు కూడా చేశామని తెలిపారు.

నేటి నుంచి రక్షణ సువార్త మహాసభలు

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం భారతీయ విద్యా భవన్స్ సమీపంలో సోమవారం నుంచి ఈనెల 7వ తేదీ వరకు మూడు రోజుల పాటు రక్షణ సువార్త మహాసభలు నిర్వహించనున్నట్లు కన్వీనర్లు కె..శ్రీధర్‌బాబు, కె.ఆశీర్వాదం తెలిపారు. సభల్లో శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిది జాన్సన్ పాల్గొంటారని వారు తెలిపారు. ఎస్.రాజశేఖర్ వాఖ్య సందేశాన్ని అందిస్తారని, పెద్ద సంఖ్యలో విశ్వాసులు హాజరుకావాలని వారు కోరారు.

ఉచిత వైద్యంతో పేదల ఆరోగ్యం పదిలం


అబ్బాయిరాజును సత్కరించిన దృశ్యం

ఆకివీడు: మండలంలోని సిద్దాపురం గ్రామంలో పెద్దపుల్లేటి రామరాజు మెమోరియల్ ట్రస్టు 4వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉచిత మెగా వైద్యం శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కనుమూరి అబ్బాయిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు పేదల ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయన్నారు. శిబిరంలో బీపీ, షుగర్, ఇతర పరీక్షలు చేయించుకోవడం ద్వారా అవసరమైన వారు మెరుగైన వైద్యం పొందే అవకాశం ఉంటుందన్నారు. పెద్దాసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆరోగ్య శిబిరాలు దోహదపడతాయన్నారు. ప్రభుత్వం వైఎస్సార్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి నెలా నిర్వహిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్య శిబిరాల్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రస్టు ఆధ్వర్యాన కార్పొరేట్ వైద్యులు వచ్చి ఆయా విభాగాలకు సంబంధించి వైద్యం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు కలిదిండి మహేష్ వర్మ, ఎండీ బీలాల్, గోపాలకృష్ణంరాజు, భీమవరం, ఆకివీడుకు చెందిన పలు విభాగాల వైద్యులు పాల్గొన్నారు. శిబిరంలో 230 మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ ఎంవీ. సూర్యనారాయణరాజు, గ్రామ పెద్దలు అల్లూరి సోమరాజు, జంపన కృష్ణంరాజు(జేకే), అల్లూరి రంగరాజు, బుజ్జిరాజు, కలిదిండి ఇంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వంతులవారీగా సాగునీరు

ఉండి: ఉండి, వెంకయ్య వయ్యేరు కాలువలపై రబీకి సోమవారం నుంచి వంతులవారీ విధానంలో సాగునీరు అందించనున్నట్లు ఇరిగేషన్ సబ్ డివిజన్ డీఈఈ పీఎస్‌వీవీఎస్ మూర్తి తెలిపారు. ఉండి కాలువల పరిధిలోని గణపవరం, ఉండి, పాలకోడేరు, కాళ్ల, భీమవరం మండలాల్లోని 41,151 ఎకరాల ఆయకట్టు, వెంకయ్య వయ్యేరు, ఓల్డు వయ్యేరు కాలువల పరిధిలో పెంటపాడు, గణపవరం, నిడమర్రు, ఆకివీడు, కాళ్ల మండలాల పరిధిలో 33,962 ఎకరాల ఆయకట్టు సాగులో ఉందన్నారు. రైతులంతా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వంతులవారీ విధానంలో తమ పంటలకు సాగునీటిని నింపుకోవాలని సూచించారు.

వంతులవారీ వివరాలు

ఉండి కాలువకు..

ఈనెల 5వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 11వ తేదీ ఉదయం 6 గంటల వరకు, 18వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 24వ తేదీ ఉదయం 6 గంటల వరకు. మార్చి 2వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 8వ తేదీ ఉదయం 6 గంటల వరకు, 15వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 21వ తేదీ ఉదయం 6 గంటల వరకు, 28వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఏప్రిల్ 3వ తేదీ ఉదయం 6 గంటల వరకు సాగునీరు వంతులవారీ విధానంలో అందించనున్నారు.

వెంకయ్య వయ్యేరు కాలువకు..

ఈనెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 17వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు, 24వ తేదీ సాయంత్రం నుంచి మార్చి 1వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు, 8వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 14వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు, 21వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు, ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 9వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు సాగునీటి విడుదల ఉంటుందని, రైతులు గమనించాలని డీఈఈ కోరారు.

విద్యార్థినికి మానవత ఆర్థిక సాయం

తణుకు టౌన్: విశాఖపట్టణంలో న్యాయ విద్యనభ్యసిస్తున్న విద్యార్థినికి కళాశాల ఫీజుల నిమిత్తం తణుకు మానవత సంస్థ, సభ్యులు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేసినట్లు సంస్థ అధ్యక్షుడు అక్కాపంతుల బాలాజీ తెలిపారు. ఆదివారం తణుకు రోటరీ క్లబ్‌లో జరిగిన మానవత సంస్థ సమావేశంలో విశాఖలో బీఎఎల్‌ఎల్‌బీ చదువుతున్న విద్యార్థిని ఎస్.హర్షిత తన కళాశాల ఫీజుల నిమిత్తం మానవత సంస్థ రూ.10 వేలు, తణుకు మానవత సభ్యుడు, దాత ప్రొఫెసర్ డాక్టర్ అత్యం వెంకటేశ్వరరావు రూ.10 వేలు మొత్తం రూ.20 వేల చెక్కును అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మానవత జిల్లా శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు, కార్యదర్శి ఆలపాటి సోమేశ్వరరావు, కోశాధికారి అక్కిన కాశీ, వంగూరి హనుమంతరావు, ఆలపాటి సుబ్బారావు, పి.శివన్నారాయణ, కె.రామప్రభాకర్, పి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు వైద్య సేవలు

తణుకు టౌన్: తణుకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిషా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యాన సంచార వైద్యశాల ద్వారా ప్రతి ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 10 మంది వృద్ధులకు ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య సేవలందించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.కరుణాకర్ చౌదరి తెలిపారు. కంటి డాక్టర్ హుస్సేన్ అహ్మద్, జనరల్ డాక్టర్ సుంకవల్లి నీలు మహేంద్ర తణుకు మండలం వేల్పూరు గ్రామం తదితర ప్రాంతాల్లో పర్యటించి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. అసోసియేషన్ సభ్యుడు వీవీ కామేశ్వరరావు ఆర్థిక సాయంతో మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు.

11, 12 తేదీల్లో శిక్షణ తరగతులు

భీమవరం: ఈనెల 11, 12 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర శిక్షణ తరగతులు భీమవరం క్లాత్ మర్చంట్స్ భవనంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.సుబ్బరాజు, ఎం.రామాంజనేయులు తెలిపారు. అందరూ హాజరై సంఘానికి సహకారం అందించాలని కోరారు.

కంటి, దంత సంరక్షణ పట్ల శ్రద్ధ వహించాలి


పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కాళ్ల: కంటి, దంత సంరక్షణ పట్ల ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ మురళీకృష్ణంరాజు అన్నారు. ఆదివారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన మండలంలోని పెద ఆమిరం గ్రామంలో జాతీయ సేవా శిబిరం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి, దంత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున విచ్చేసి వైద్య సహాయం పొందారు. విష్ణు దంత వైద్య కళాశాల, భీమవరం మ్యాక్స్ విజన్ కంటి వైద్య నిపుణులు ప్రజలకు సేవలందించారు. విష్ణు దంత వైద్య కళాశాల డాక్టర్ చైతన్య, మ్యాక్స్ విజన్‌కు చెందిన శ్రీహరి మాట్లాడుతూ పేద వర్గాలకు ఉచిత సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు మాట్లాడుతూ తమ గ్రామాన్ని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎంపిక చేసుకుని సేవా కార్యక్రమాలు అందించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.కృష్ణ చైతన్య, యూబీఏ కో ఆర్డినేటర్ డాక్టర్ మెహర్ గణేష్, ఎన్ఎస్ఎస్ సహాయ కో ఆర్డినేటర్ కేవీ సత్యనారాయణ, మాక్స్ విజన్ హెచ్ఆర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడి.. 18 మంది అరెస్టు

పాలకోడేరు: వేర్వేరు చోట్ల పేకాటాడుతున్న స్థావరాలపై పోలీసులు దాడిచేసి 18 మంది జూదరులను అరెస్ట్ చేశారు. పాలకోడేరు మండలంలోని పెన్నాడ, కుముదవల్లి, కోరుకొల్లు గ్రామాల్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై నాళం శ్రీనివాసరావు తన సిబ్బందితో ఆదివారం దాడి చేశారు. మూడు గ్రామాల్లో 18 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.4 వేల 224 నగదును స్వాధీన పర్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిని సోమవారం భీమవరం కోర్టులో హాజరు పరుస్తామని చెప్పారు.

కోడలుపై అత్త ఫిర్యాదు

భీమవరం: భీమవరం వన్‌టౌన్ పరిధిలోని గాంధీ నగర్‌కు చెందిన పి.సాయిలక్ష్మిని ఆమె కోడలు నాగ వెంకట పద్మ కొట్టినట్లు ఫిర్యాదు అందిందని పోలీసులు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ శేషావతారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

18న వృద్ధాశ్రమం పునఃప్రారంభం

పాలకోడేరు: ఈనెల 18వ తేదీన గరగపర్రులోని వృద్ధాశ్రమం పునఃప్రారంభమవుతుందని వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. ఆశ్రయం కోరేవారు ఈనెల 15 లోగా భీమవరంలోని శ్రీరాంపురంలో గల వసుద ఫౌండేషన్ కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్: 99490 93115లో సంప్రదించాలన్నారు.

కొండలరాయుడు ఆలయంలో విశేష పూజలు

అత్తిలి: స్థానిక గంటావారి పుంతలో కొలువై ఉన్న శ్రీ కొండలరాయుడు ఆలయంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా పంచామృతాలతో అభిషేకం చేసి, ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ చైర్మన్ గొట్టుముక్కల సత్యనారాయణరాజు ఆధ్వర్యాన అర్చకుడు చల్లపల్లి సుబ్బయ్య శాస్త్రి పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భజన సంకీర్తన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకోగా, అన్నదానం చేశారు.

ఎండీ దూద్ బాషాకు అభినందనలు

తాడేపల్లిగూడెం (టీటీసీ): వైఎస్సార్ సీపీ నాయకుడు ఎండీ దూద్ బాషాకు ఆల్ ఇండియా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుండుబోగుల బలుసులరావు, అడ్డాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
భీమవరం డివిజన్
90102 23729
Office mail : tpgadvt@gmail.com